


# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం


రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
మన దునియా
రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335

సంపుటి : 3 | సంచిక : 233 | మార్చ్ 10 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-

# అక్రమ లే అవుట్‌లకు ... అధికారులే అండా..?

## వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ పేరిట సొమ్ముచేసుకుంటున్న వైనం

పైకం ఇస్తే పాడు పనులు చేసుదేనా...?
పేరు అధికారి...? సొమ్ము ఆధినులకా..?
ధర్మసాగర్ లో అధర్మానికే అందేలమా..?




## గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలి: రేవంత్ రెడ్డి

మెగా ఈవెంట్లలో పతకాలు సాధించడమే లక్ష్యమన్న సీఎం

యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీని సిద్ధం చేయాలని ఆదేశం

ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ఉండాలన్న రేవంత్

తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక అడుగులు వేశారు. ఒలింపిక్స్ వంటి మెగా ఈవెంట్లలో రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడమే ధ్యేయంగా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని సిద్ధం చేయాలని అధికారులను




## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది: పుతిన్

పశ్చిమాసియాలో గరిష్ట స్థాయికి చేరిన ఉద్రిక్తతలు

ఇరాన్‌కు వ్యూహాత్మక మద్దతును ప్రకటించిన పుతిన్

ఇరాన్ నేతల మృతి పట్ల తీవ్ర సంతాపం



## రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి రూ.1000 కోట్లు పంపిస్తున్నారు: కేటీఆర్ ఎద్దేవా

కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదన్న కేటీఆర్

ఇప్పుడు కోతల సమయం వచ్చినా రైతుబంధు పడలేదన్న కేటీఆర్

రుణమాఫీ చేశానని అనుకుంటున్నానని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరమని వ్యాఖ్య



## ప్రశ్నించే జర్నలిస్టుల రక్షణకు హెల్ప్‌లైన్

ఇక తప్పుడు కేసులు బెదిరింపులకు చెక్

సత్యం కోసం రాస్తే అండగా ప్రొటెక్షన్ ఫోర్స్

"సత్యం రాసే కలాన్ని ఎవరూ అణచలేరుడ జర్నలిస్టుల భద్రతే ప్రజాస్వామ్య బలం"

**మన దునియా,హైదరాబాద్:మార్చి 09**

తెలంగాణ రాష్ట్రంలో నీతి, నిజాయితీ, ధర్మంతో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న బెదిరింపులు, భౌతిక దాడులు, తప్పుడు కేసుల నేపథ్యంలో అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ కీలక నిర్ణయం

ALL INDIA JOURNALIST PROTECTION FORCE

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలి: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో క్రీడాశాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం భవిష్యత్తు ప్రణాళికలను ఖరారు చేశారు.ప్రధానంగా గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలని సీఎం సూచించారు. అక్కడ ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలతో పాటు యూనివర్సిటీ కాంప్లెక్స్, అత్యాధునిక హాస్టల్ భవనాలు, వివిధ క్రీడల శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీనికి సంబంధించి పలు ఆర్కిటెక్చర్ నమూనాలను పరిశీలించిన ఆయన, భవిష్యత్తులో ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా మౌలిక సదుపాయాలు ఉండాలని స్పష్టం చేశారు.కేవలం గచ్చిబౌలి మాత్రమే కాకుండా, హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం, కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియాలను కూడా ఆధునికీకరించాలని నిర్ణయించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ క్రీడాకారుల ప్రతిభను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది.

## రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి రూ.1000 కోట్లు పంపిస్తున్నారు: కేటీఆర్ ఎద్దేవా

(మొదటి పేజీ తరువాయి)

'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదని, కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం వేయలేదని విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతుబంధును నిలిపివేసి 'రాహుల్ బంధు' పేరుతో కొత్త పథకం తెచ్చారని ఎద్దేవా చేశారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రాహుల్ బంధు పథకం కింద గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తున్నాడని ఆరోపించారు. అందుకే కేసీఆర్ ముందే చెప్పారని, ఆలోచించి జాగ్రత్తగా ఓటు వేయాలని సూచించారని తెలిపారు. రేవంత్ రెడ్డి మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారని విమర్శించారు."నేను రుణమాఫీ చేశానని అనుకుంటున్నా, రైతుబంధు వేశానని అనుకుంటున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారని, అసలు ఆయన ముఖ్యమంత్రేనా అని నిలదీశారు. మరి ముఖ్యమంత్రిగా మీరెందుకు ఉన్నారని ప్రశ్నించారు. రైతుబంధు వేస్తే, రుణమాఫీ ఇస్తే మీకు తెలియకుండా ఉండటమేమిటని అన్నారు. హైదరాబాద్‌లో దోమలు బాగా పెరిగిపోయాయని, కానీ నగరంలో చెత్తను మాత్రం తీయడం లేదని విమర్శించారు.

## రాష్ట్రపతికి అవమానం.. పాత ఫొటోతో మోదీని ఇరుకునపెట్టిన మమత

**రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్ ఉల్లంఘించారని ప్రధాని మోదీ ఆరోపణ**

**విమర్శలను ఖండించి, పాత ఫోటోతో ఎదురుదాడికి దిగిన సీఎం మమత**

**రాష్ట్రపతి నిలబడితే ప్రధాని కూర్చున్న ఫోటోను ప్రదర్శించిన దీదీ**

**ప్రొటోకాల్ వివాదంపై బెంగాల్ ప్రభుత్వాన్ని నివేదిక కోరిన కేంద్ర హోంశాఖ**

**ఈ ఘటనతో మరింత ముదిరిన బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్ పోరు**


పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య రాజకీయ వివాదం మరోసారి తారస్థాయికి చేరింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తమ ప్రభుత్వం అగౌరవం కలిగించిందంటూ ప్రధాని చేసిన విమర్శలకు సీఎం మమత ఒక పాత ఫోటోతో ఘాటుగా బదులిచ్చారు. రాష్ట్రపతి నిలబడి ఉండగా ప్రధాని కూర్చున్న ఫోటోను చూపిస్తూ.. అసలు గౌరవం ఇవ్వనిది ఎవరని ఆమె నిలదీశారు.మార్చి 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బెంగాల్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా బాగ్డోగ్రా విమానాశ్రయంలో తనకు స్వాగతం పలికేందుకు ముఖ్యమంత్రిగానీ, కేబినెట్ మంత్రులుగానీ రాకపోవడంపై రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ప్రధాని మోదీ, టీఎంసీ ప్రభుత్వం ఒక గిరిజన మహిళా రాష్ట్రపతిని తీవ్రంగా అవమానించిందని, ఇది సిగ్గుచేటని విమర్శించారు.ఈ ఆరోపణలను సీఎం మమత తీవ్రంగా ఖండించారు. తాను ప్రజా సమస్యలపై కోల్‌కతాలో ధర్నాలో ఉన్నందునే రాలేకపోయానని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున మేయర్ హాజరయ్యారని వివరణ ఇచ్చారు. అంతేకాకుండా, 2024 మార్చిలో ఎల్‌కే అద్వానీకి భారతరత్న పురస్కారం అందించినప్పటి ఫోటోను ఆమె మీడియా ముందు ప్రదర్శించారు. ఆ ఫోటోలో రాష్ట్రపతి నిల్చుని ఉండగా ప్రధాని మోదీ కూర్చుని ఉన్నారని గుర్తుచేస్తూ.. బీజేపీ నేతలు తమకు గౌరవం గురించి నీతులు చెప్పవద్దని ఎదురుదాడికి దిగారు.ఈ రాజకీయ వివాదం ముదురుతున్న నేపథ్యంలో, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. రాష్ట్రపతి పర్యటనలో జరిగిన ప్రొటోకాల్ ఉల్లంఘనలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ఈ ఘటన పరిపాలనపరంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.



# అక్రమ లే అవుట్‌లకు ... అధికారులే అండా..?

**మన దునియా హనుమకొండ జిల్లా ధర్మసాగర్:మార్చి 09**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో అక్రమ లే అవుట్‌ల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ పేరుతో నాన్ లే అవుట్‌లలోని ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల రెవెన్యూ కార్యాలయంలో ఈ ప్రక్రియ పెద్దఎత్తున సాగుతుండగా, కింది స్థాయి సిబ్బంది, కొంతమంది నోటరీల సహకారంతో అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రియల్ ఎస్టేట్ వర్గాల సమాచారం ప్రకారం, నాన్ లే అవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ కోసం వెంచర్ నిర్వాహకుల నుంచి భారీగా ముడుపులు వసూలు చేస్తూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకటి కాదు, వందల సంఖ్యలో నాన్ లే అవుట్ వెంచర్లు పుట్టుకొస్తున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఔటర్ రింగ్ రోడ్ పరిసరాల్లో పెరుగుతున్న నాన్ లే అవుట్లు వరంగల్ ఔటర్ రింగ్ రోడ్ ధర్మసాగర్ మండలంలోని పలు గ్రామాల గుండా వెళ్లడంతో, ఆ ప్రాంతంలో భూముల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. దీంతో ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకుని రెండు కిలోమీటర్ల పరిధిలో వందల సంఖ్యలో నాన్ లే అవుట్ వెంచర్లు వెలిశాయి. ఈ వెంచర్లలో 2 ఎకరాల నుంచి 5 ఎకరాల వరకు, కొన్ని చోట్ల 9 నుంచి 13 ఎకరాల వరకు భూములను ప్లాట్లుగా విభజించి అమ్మకాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే నాలా కన్వర్షన్ లేకుండానే పొలాలను ప్లాట్లుగా మార్చి గజాల లెక్కన విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.అధికారులపై అనుమానాలు ఈ అక్రమాలను అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. అమ్యామ్యాల మార్గంలో కొంతమంది అధికారులు అక్రమ వెంచర్ల నిర్వాహకులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ధర్మసాగర్, దేవనూరు,




ఎల్కుర్తి, క్యాతంపల్లి, పెద్దపెండ్యాల, ఉనికిచర్ల, మల్లక్కపల్లి గ్రామాల్లో వందల సంఖ్యలో నాన్ లే అవుట్లు ఏర్పడుతున్నాయి. అయినప్పటికీ వాటిపై ఎలాంటి కట్టడి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

**ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్లు**

నాన్ లే అవుట్ వెంచర్లపై పలుమార్లు మీడియాలో కథనాలు వచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ వర్గాల ప్రకారం, ప్రతి ప్లాట్ రిజిస్ట్రేషన్‌కు సుమారు రూ.10 వేల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. ఇలా ల్యాండ్ పేరిట రిజిస్ట్రేషన్లు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నారని సమాచారం. ఏకంగా 3 నుంచి 5 ఎకరాల విస్తీర్ణంలో వెంచర్లు ఏర్పాటు చేసి అక్రమంగా ప్లాట్లు విక్రయిస్తున్నా అధికారులు మౌనం పాటిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.స్థానికులు చెబుతున్నదాని ప్రకారం, ఈ వ్యవహారంపై ఆర్డీవో రమేష్ రాథోడ్ తో పాటు జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రశ్నించే జర్నలిస్టుల రక్షణకు హెల్ప్‌లైన్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంది. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ నంబర్ 9490056011 ను అందుబాటులో ఉంచినట్లు సంస్థ రాష్ట్ర కమిటీ ప్రకటించింది.ఈ నిర్ణయం జర్నలిస్టుల భద్రతను బలోపేతం చేయడమే కాకుండా సత్యం కోసం పని చేస్తున్న జర్నలిస్టులకు ధైర్యం నింపే చర్యగా భావిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా నిలిచే జర్నలిజాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సంస్థ నాయకులు పేర్కొన్నారు.జర్నలిస్టుల భద్రత కోసం ప్రొటెక్షన్ ఫోర్స్ కీలక నిర్ణయాలుజర్నలిస్టులపై జరిగే బెదిరింపులు, భౌతిక దాడులు, తప్పుడు కేసులపై వెంటనే స్పందించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు.రాష్ట్ర కమిటీ సభ్యులు అనునిత్యం 24 గంటలు అందుబాటులో ఉంటారని సంస్థ వెల్లడించింది.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జర్నలిస్టు సంఘాలను ఒక వేదికపైకి తీసుకొచ్చి ఐక్యంగా పోరాటం చేయాలని నిర్ణయం తీసుకున్నారు.సత్యం కోసం రాస్తున్న జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని స్పష్టం చేశారు.ఫిర్యాదు విధానం ఆధారాలతో చర్యలు ఇకపై జర్నలిస్టులపై ఎలాంటి బెదిరింపులు, భౌతిక దాడులు లేదా తప్పుడు కేసులు నమోదైనా వెంటనే ఈ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సంస్థ ప్రతినిధులు తెలిపారు. జర్నలిస్టులను ఎవరైనా బెదిరించినా, దాడి చేసినా లేదా తప్పుడు ఆరోపణలు చేసినా, సంబంధిత ఆడియో, వీడియో లేదా ఇతర ఆధారాలను హెల్ప్‌లైన్ నంబర్‌కు పంపాలని సూచించారు. అందిన ఫిర్యాదులను రాష్ట్ర కమిటీ సమగ్రంగా పరిశీలించి అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటూ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని తెలిపారు. స్వతంత్ర సంస్థగా ముందుకు అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ చైర్మన్ చుంచు కుమార్ మాట్లాడుతూ, ఈ సంస్థ ఏ రాజకీయ పార్టీకి లేదా ఇతర సంస్థకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఇది పూర్తిగా స్వతంత్రంగా జర్నలిస్టుల భద్రత కోసం ఏర్పడిన సంస్థ అని తెలిపారు. తెలంగాణలో జర్నలిస్టులపై జరుగుతున్న బెదిరింపులు, భౌతిక దాడులు, బూతు ప్రచారాలు, అక్రమ కేసులకు ఇక చెరమగీతం పాడాలంటే జర్నలిస్టుల ఐక్య పోరాటం అవసరమని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్ని జర్నలిస్టు సంఘాలను కలుపుకొని ముందుకు సాగుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. జర్నలిజం




ప్రజాస్వామ్యానికి కాపలాదారు భారతదేశ స్వాతంత్ర్య సమర కాలంలో పత్రికలు మరియు జర్నలిస్టులు ప్రజల్లో చైతన్యం కలిగించడంలో కీలక పాత్ర పోషించారు. తమ సంపాదకీయాలు, రచనల ద్వారా ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంచుతూ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ, లాలా లజపత్ రాయ్ వంటి మహనీయులు పత్రికలను ప్రజల చైతన్యానికి శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగించారు. వారి ఆలోచనలు మరియు రచనలు సమాజంలో మార్పుకు దారితీశాయి. ఆ మహనీయుల ఆదర్శాలను అనుసరిస్తూ నేటి జర్నలిస్టులు సత్యం, ధర్మం, న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. అలాంటి జర్నలిస్టులను అణగదొక్కడానికి చేసే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతాయని నాయకులు పేర్కొన్నారు.

**కవుల సందేశం సత్యం మార్గం**

తెలుగు మహాకవి వేమన సమాజంలో సత్యానికి ప్రాధాన్యతను తెలియజేస్తూ "నిజమనే మాట నిటారుగా నిలుస్తుంది" అని చెప్పారు.మరోవైపు మహాకవి శ్రీశ్రీ అన్యాయానికి వ్యతిరేకంగా సమాజం పోరాడాలని పిలుపునిచ్చారు. అదే స్ఫూర్తితో జర్నలిస్టులు సమాజానికి దారిదీపాలుగా నిలవాలని సంస్థ నాయకులు తెలిపారు.సత్యం కోసం రాసే ప్రతి కలానికి అండగా నిలుస్తామని, జర్నలిస్టులపై అన్యాయం జరిగితే ఇక మౌనం కాదు పోరాటమే సమాధానం అవుతుందని అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ చైర్మన్ చుంచు కుమార్ గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సుధాకర్ స్పష్టం చేశారు.

## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది: పుతిన్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరిన వేళ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్‌కు తన మద్దతును ప్రకటించారు. ఇజ్రాయెల్, అమెరికాలతో సాగుతున్న ఘర్షణల్లో మిత్రదేశమైన ఇరాన్‌కు మాస్కో అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన ముజ్తబా ఖమేనీకి పుతిన్ అభినందనలు తెలుపుతూ, ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో దేశాన్ని సమర్థవంతంగా నడిపించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సరిహద్దుల్లో ఎదురవుతున్న సాయుధ దురాక్రమణను తిప్పికొట్టడంలో ఇరాన్‌కు ముజ్తబా నాయకత్వం అవసరమని పుతిన్ పేర్కొన్నారు. ఇటీవల ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఖమేనీ



సహా ఇతర అగ్రనేతల మృతిపై ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఆంక్షలు, యుద్ధ మేఘాల మధ్య రష్యా-ఇరాన్‌ల మధ్య బలపడుతున్న ఈ వ్యూహాత్మక బంధం పశ్చిమాసియా రాజకీయ సమీకరణాలను వేగంగా మారుస్తోంది. రష్యా ఇస్తున్న ఈ బహిరంగ హామీ ఇరాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో భారీ నైతిక బలాన్ని చేకూర్చనుంది.

# రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**రైతులకు ఆప్ తో సంబంధం లేకుండా, సబ్సిడీ ద్వారా ఎరువులు అందించారు**

**స్వామినాథన్ (సి2+50) సిఫార్సులు అమలు చేయాలి**

**మన దునియా (ప్రతినిధి శరత్)మార్చ్ 09, దండేపల్లి.**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలో రైతు సంఘం జనరల్ బాడీ సమావేశం లచ్చ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొండ గుర్ల లింగన్న, బోడెంకి చందు హాజరై మాట్లాడుతూ ఉత్పత్తిదారుడైన రైతు అభివృద్ధికి ప్రభుత్వాలు చేయుత ఇవ్వాలని, కానీ ప్రభుత్వాలు యాప్ ల పేరుతో రైతులను మరింత ఇబ్బంది పెడుతున్నారని, రైతులకు ఇప్పటివరకు రైతు భరోసా, రైతు రుణమాఫీ అందలేదని, కౌలు రైతులకు భరోసా ఇవ్వాలని, స్వామినాథన్ సిఫార్సులు ఏ2+50 అమలు చేయాలని ఉన్న అమలు చేసే దాంట్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యా యని, అమెరికా,భారత్ ఒప్పందాల వల్ల రైతులు మరింత దివాళి తీసి, బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విత్తన చట్టం తీసుకు వస్తున్నారన్నారు. ఆ విధానాలను తిప్పి కొట్టేందుకు రైతులందరూ ఏకమై పోరాటాలకు ముందుకు వచ్చి, రైతంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. రైతులకు సబ్సిడీ ద్వారా పనిముట్లు అందించాలని, రైతు సమస్యల పరిష్కారానికి పోరాటాలకు రైతులు కదలి వచ్చి ప్రభుత్వాల మెడలు వంచి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం



రైతు సంఘం దండేపల్లి నూతన మండల ఎన్ను కోవడం జరిగింది

అధ్యక్షులు:- కాసారపు లచ్చ గౌడ్

కార్యదర్శి:- మొడితే వెంకటేష్

ఉపాధ్యక్షులు:- ఎర్రోజుల శ్రీనివాస్, దోసండ్ల పోశం, బొమ్మిడి రాజన్న

సహాయ కార్యదర్శిలు:- ముడితే నరసింహ, షేక్ మీరా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమలో మద్దతుగా కే అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, అంబటి లక్ష్మణ్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి ఒత్తిడిడ విధి నిర్వహణలోనే వైద్యురాలి ప్రాణాంతక నిర్ణయం

**మన దునియా,పాలకొల్లు:మార్చి 09**

వృత్తిరీత్యా ఎంతో మందికి ప్రాణదానం చేయాల్సిన ఒక యువ వైద్యురాలు అర్ధాంతరంగా తనువు చాలించడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఘటనకు గల కారణాలను పరిశీలిస్తే కుటుంబ సభ్యులు కుదిర్చిన వివాహం ఆమెకు ఇష్టం లేకపోవడమే ప్రధాన కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. పెళ్లి విషయంలో గత కొద్దిరోజులుగా ఆమె తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే మనస్తాపానికి గురైన ఆమె విధి నిర్వహణలో ఉంటూనే ప్రాణాంతక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం చంద్రరేఖ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఆమె కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తోటి సిబ్బంది




సైతం ఆమె మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. వైద్యురాలి ఆకస్మిక మృతి స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# రిటైర్డ్ జడ్జి డిజిటల్ అరెస్ట్.. రూ. 1.66 కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్లు

**మన దునియా,బెంగళూరు ఇందిరానగర్:మార్చి 09**

మనీలాండరింగ్, మానవ అక్రమ రవాణా కేసు పేరుతో రిటైర్డ్ జడ్జికి సైబర్ నేరగాళ్ల మోసం వీడియో కాల్ చేసి తాము సి.బి.ఐ అధికారులమని భయపెట్టి డిజిటల్ అరెస్ట్ విచారణ జరుగుతుందని చెప్పి ఇంటి నుంచి బయటకు రావొద్దని హెచ్చరిక మీ ఆధార్ కు లింక్ అయి ఉన్న రెండు మొబైల్ నెంబర్లు మహిళలకు అభ్యంతర కాల్స్ చేస్తున్నారని మాజీ జడ్జిని భయపెట్టిన సైబర్ నేరగాళ్లు బెంగళూరులోని ఇందిరానగర్ లో మీపై కేసు నమోదు అయిందని భయభ్రాంతులకు గురిచేసిన సైబర్ కేటుగాళ్లు మీపై మానవక్రమ రవాణా కేసు కూడా నమోదు అయిందని సుప్రీంకోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిందని కాల్ చేసి బెదిరింపులు ఈ విషయాలపై కుటుంబ సభ్యులు గాని స్నేహితులతో కానీ చర్చించవద్దని డిజిటల్ అరెస్ట్ చేసిన నిందితులు మీ బ్యాంకు ఖాతాలు వివరాలు ఇవ్వాలని భయపెట్టి, మీరు చెల్లించే మొత్తం విచారణ తర్వాత తిరిగి ఇస్తామని మస్కా



అరెస్టు చేస్తే ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందని భయపడి రూ. 1.66 కోట్లు సైబర్ మోసగాళ్లకు బదిలీ చేసిన రిటైర్డ్ జడ్జ్ మోసగాళ్లు చెప్పిన విధంగా నగదు తిరిగి ఇవ్వకపోవడంతో పోలీసులను ఆశ్రయించిన రిటైర్డ్ జడ్జ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న నేరెడ్మెట్ పోలీసులు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాలీక లో బాగంగా ఏ టి సి ఉట్నూర్ లో వెడ్మ బొజ్జు పటేల్

**విద్యతోనే జీవితంలో ఉన్నత శిఖరాలకు నైపుణ్యతతోనే ఉపాధి అవకాశాలు**

**పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన ఖానాపూర్ ఎమ్మెల్యే**

**మన దునియా ( ప్రతినిధి శరత్) మార్చ్ 09. ఉట్నూర్**

ఉట్నూర్ మండల కేంద్రంలోని ఏ టి సి లో విద్యార్థులతో ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ , ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నూతన కోర్సులను ప్రారంభించారు ,విద్యార్థులు చేసిన అసైన్మెంట్స్ నీ తిలకించారు . ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితంలో విద్యార్థులకు త్వరగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ ఏ టి సి లు నైపుణ్యత కల్పించడంలో ఉపయోగపడుతున్నాయి అన్నారు . ప్రతి ఒక్కరు స్కిల్ నేర్చుకోవడానికి కోర్సు పూర్తిచేస్తే నే ఉపాధి అవకాశాలు త్వరగా వస్తాయ్ అన్నారు . లక్కారం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ , పెన్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే గారు , విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు . 9.5 గ్రేడ్స్ దాటిన



వారికి 2500 , మండల స్థాయిలో టాపర్ కి 5000 , జిల్లా టాపర్ 10000 రూపాయలు బహుమతి ఇస్తాను అని విద్యార్థులను ప్రోత్సహించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు , స్థానికులు , కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించి ఆపై భర్త ప్రాణాంతక నిర్ణయం



**మన దునియా,ఖమ్మం జిల్లా: మార్చి 09**


తిరుమలాయపాలెంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించిన తర్వాత భర్త పురుగుల మందు తాగి ప్రాణాంతక నిర్ణయం తీసుకున్నాడు. తిరుమలాయపాలెంకు చెందిన తోటమళ్ల నాగభూషణం రెండేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు మూడు సార్లు ప్రయత్నించగా భార్య జయమ్మ అడ్డుకుంది. అయితే రోజురోజుకు అనారోగ్య సమస్యలు పెరుగుతుండడంతో తనను అడ్డుకుంటున్న భార్యను చంలిపి తర్వాత తాను కూడా చనిపోవాలని నాగభూషణం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అనంతరం ముందుగానే తెచ్చుకున్న పురుగుల మందు తాగాడు. ఇంట్లో నుంచి మంటలు రావడంతో స్థానికులు గమనించి వారి కుమారుడికి సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న కుమారుడు తల్లిదండ్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. చికిత్స పొందుతూ నాగభూషణం మృతి చెందగా, జయమ్మ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటనపై తిరుమలాయపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నాగభూషణంకు ఒక కుమారుడు.

## వామ్మో ఎంత ఘోరం....

**డబ్బు కోసం ఎంత కు తెగించింది....**

**ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కట్టుకున్న భర్తను సైతం లేపేసింది.... ఈ శాడిస్ట్ భార్య!**


**మన దునియా ఖమ్మం జిల్లా: మార్చి 09**



తెలంగాణ ఖమ్మంలో సంచలనం సృష్టించిన ఆటో డ్రైవర్ చాగంటి రవి (52) హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. భర్త అనారోగ్యంతో చనిపోతాడని భావించిన భార్య అతడి పేరుపై రూ.66 లక్షలకు బీమా చేయించింది. ఆ తర్వాత ఆ డబ్బుల కోసం భర్తను దారుణంగా చంపించింది. ఈ కేసులో ఆమెతో పాటు మరో నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం నగరానికి చెందిన రవి మద్యానికి బానిసై కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో అతడి భార్య ప్రశాంతి.. భర్త ఎలాగూ చనిపోతాడనే ఆలోచనతో ఓ పథకం వేసింది. గత ఏడాది జులైలో తన బంధువు శ్రీనివాస్ సహాయంతో రవి పేరు మీద రూ.66 లక్షలకు ఇన్సూరెన్స్ పాలసీ చేయించింది. అయితే, నెలలు గడుస్తున్న కొద్దీ రవి ఆరోగ్యం మెరుగుపడటంతో ప్రశాంతిలో అసహనం పెరిగింది. బీమా డబ్బుల కోసం భర్తను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో శ్రీనివాస్‌తో పాటు జోగి రాజ్‌కుమార్, జోగి వెంకటేష్, జోగి రాంబాబులతో ఒప్పందం కుదుర్చుకుంది. హత్య చేస్తే వచ్చే బీమా డబ్బులో సగం ఇస్తానని వారికి ఆశ చూపింది. పథకం ప్రకారం ఈ నెల 2వ తేదీన రవికి ఫుల్లుగా మద్యం తాగించి వీవీ పాలెం శివారు ప్రాంతానికి తీసుకెళ్లారు. అనంతరం కారుతో ఢీకొట్టి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఈ ఘటనపై అనుమానంతో లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులు, సాంకేతిక ఆధారాల సాయంతో అసలు నిజాన్ని బయటపెట్టారు. ఈ హత్య కేసులో ప్రధాన సూత్రధారి అయిన ప్రశాంతితో పాటు మిగిలిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## సాంబార్‌పై గొడవడ మహిళ మృతి

**మన దునియా,బెంగుళూరు: మార్చి 09**



బెంగుళూరులో జరిగిన చిన్న గొడవ పెద్ద విషాదానికి దారితీసింది. సాంబార్ వంటకంపై జరిగిన వాగ్వాదం ఓ మహిళ ప్రాణాలు తీసింది. బెంగుళూరుకు చెందిన 27 ఏళ్ల కావ్యకు ఐదేళ్ల క్రితం రంగస్వామితో వివాహం జరిగింది. వీరికి నాలుగేళ్ల బిడ్డ కూడా ఉన్నాడు. మూడు రోజుల క్రితం చేసిన సాంబార్‌ను ఫ్రిజ్‌లో పెట్టి ప్రతిరోజూ వేడి చేసి పెడుతోందని భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ విషయం పై ఇద్దరి మధ్య తీవ్రంగా గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన కావ్య కోపంతో బాత్రూమ్‌లోకి వెళ్లి పొలాల కోసం తెచ్చి పెట్టిన పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## కొత్తగూడెంలో ప్రభుత్వ టీచర్ హత్య!

**మన దునియా,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మార్చి 09**



తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం వన్ టౌన్ పరిధిలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కవిత మృతి చెందింది. మృతురాలి భర్త నాగేశ్వరరావుకు తన వదినతో వివాహేతర సంబంధం ఉందని, ఈ విషయంలోనే భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. భర్త నాగేశ్వరరావే కవితను హత్య చేశాడని పేర్కొన్నారు. ఈ మేరకు మృతురాలి కుటుంబ సభ్యులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## ఏపీలో రూ.3,091 కోట్లతో 8 చేపల రేవులు

**మన దునియా,అమరావతి: మార్చి 09**



ఏపీ రాష్ట్రంలో మొదటి దశలో నిర్మాణంలో ఉన్న 4 చేపల రేవులను పూర్తి చేసి.. ఈ ఏడాదిలో వాటిని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. రూ.1,522.80 కోట్లతో వాటి నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. వీటిలో 85 శాతం పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. రూ.440.91 కోట్లు ఖర్చు చేస్తే మిగిలిన పనులూ పూర్తవుతాయి. రెండో దశలో మరో 4 చేపల రేవుల నిర్మాణాన్ని చేపట్టనుంది. మొత్తం 8 చేపల రేవులకు రూ.3,091.14 కోట్లు ఖర్చు చేయనుంది.

## ఆదివాసీల భూముల జోలికి వస్తే తిరుగుబాటే

**కోయపోచ గుడెం ఆదివాసీలకు ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలి.**

**పోడు భూములకు హక్కు పత్రాలు రాకుండా అడ్డుకున్న ఫారెస్ట్ శాఖ.**

**మన దునియా ( ప్రతినిధి శరత్) మార్చ్ 09. దండేపల్లి**



మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మాకులపేట గ్రామపంచాయతీ పరిధిలోని కోయపోచగూడెం ఆదివాసీలు 2003 నుంచి పోడు భూములు సాగు చేసుకోవడం జరుగుతుంది. వీరికి భూమి రాకుండా చెయ్యడం కోసం ఫారెస్ట్ శాఖ అధికారులు,ప్రభుత్వాలు అనేక దఫాలుగా దమనకాండకు పాల్పడ్డారు.అనేకమంది పైన అక్రమ కేసులు పెట్టి బంధించడం జరిగింది. ఆయన ఆదివాసీలు తమ భూమిని కాపాడుకోవడం కోసం 25 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే వస్తున్నారు. 2005 అటవీ హక్కుల చట్టం ప్రకారంగా వీరు భూములకు హక్కు పత్రాలు ఇవ్వవలసి ఉన్నప్పటికీ గత,ప్రస్తుత ప్రభుత్వాలు,ఫారెస్ట్ శాఖ అధికారులు హక్కు పత్రాలు ఇవ్వలేదు. ఈ రోజు భూములు ఖాళీ చేయాలని లేదంటే భూమికి సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలు,హక్కు పత్రాలు చూపించాలని,లేదంటే కేసులు పెట్టడం జరుగుతుందని 52 మంది ఆదివాసులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. హక్కు పత్రాలు,పట్టాలు రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాలు,ఫారెస్ట్ శాఖ అధికారులే నేడు భూమి పేపర్లు చూపెట్టమని అడగడం సిగ్గుచేటు. ఈరోజు ఫారెస్ట్ శాఖ అధికారులు ఆదివాసీలకు ఇచ్చిన నోటీసులు రద్దు చేసుకోకపోతే ఆదివాసీలు తమ భూమిని కాపాడుకోవడం కోసం మరో పోరాటానికి సిద్ధమవుతారని ఈ సందర్భంగా ప్రభుత్వాలకు, అధికారులకు తెలియజేయడం జరుగుతుంది.పాల్గొన్నవారు కనికరపు అశోక్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి. బొడెంకీ చందు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి.కొండగొర్ల లింగన్న జిల్లా ఉపాధ్యక్షులు,అంబటి లక్ష్మణ్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు.రమేష్,ఎల్లయ్య తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం,నాయకులు గంధం రాజలింగు, శ్రీనివాస్.గూడెం ఆదివాసీలు పాల్గొన్నారు.

## రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ఐలు

**మన దునియా,హైదరాబాద్: మార్చి 09**

తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ రూ.లక్ష లంచం తీసుకుంటూ ఇద్దరు ఎస్ఐలు ఏసీబీకి పట్టుబడ్డారు. హైదరాబాద్ ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఓ నిందితుడికి 41 నోటీసులు ఇచ్చేందుకు ఎస్ఐలు బాబునాయక్, ప్రమోద్ ఫిర్యాదుదారుడి నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో లంచం తీసుకుంటున్న ఎస్ఐలను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.



# వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం

**మన దునియా హైదరాబాద్: మార్చి 09**



వచ్చే ఎన్నికల్లో తాము ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోం..' అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తేల్చి చెప్పారు. బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ మేకల విజయలక్ష్మీ రవీందర్ రెడ్డితో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆదివారం బిజెపిలో చేరారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు ప్రసంగిస్తూ గతంలో బిఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలు బేజారెత్తారని విమర్శించారు. ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు.ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయి, కాబట్టి ఈసారి తమ పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నానని అన్నారు. రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో తాము ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని ఆయన పునరుద్ఘాటించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశంలోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు.ఇరాన్, యూఎస్, ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ భారతదేశంలో ఎక్కడా క్రూడ్ ఆయిల్ కొరత లేదన్నారు. ఒకే దేశంపై ఆధారపడకుండా వ్యూహాత్మకంగా అనేక దేశాల నుంచి మన దేశం ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నదని ఆయన చెప్పారు.యుపిఏ హయాంలో మన దేశం కేవలం 16 దేశాల నుంచి మాత్రమే ఆయిల్ దిగుమతి చేసుకునేదని, ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోడి ఆ సంఖ్యను 40 దేశాలకు పెంచారని ఆయన వివరించారు. మహిళలకు గ్యాస్ సిలిండర్ ధరలపై ఎటువంటి ప్రభావం ఉండదన్నారు..దేశంలో తగినంత బఫర్ స్టాక్ ఉందని, దిగుమతి కవరేజ్ కూడా పెరిగిందని ఆయన తెలిపారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో భయాన్ని సృష్టిస్తోందని ఆయన చెప్పారు. అంతర్జాతీయ యుద్ధం జరిగినా మన దేశ చమురు నిల్వలు, సరఫరా లేదా దిగుమతులపై ప్రభావం ఉండదని, చమురు కొరత రాదన్నారు.బ్రెంట్ క్రూడ్ ధరలు 9 శాతం కంటే ఎక్కువ పెరిగినా కూడా దేశంలో ఇంధన ధరల సంక్షోభం ఏర్పడలేదని, ఇది ఎన్డీఏ ప్రభుత్వ వ్యూహం స్ట్రాటజిక్ నిల్వలు, విభిన్న సరఫరాదారులు, ముందస్తు ఒప్పందాల ఫలితం అని ఆయన వివరించారు

# వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక నజర్





**బీజేపీతోనే నగరాభివృద్ధి**

**వరంగల్ కు భారీగా నిధులు కేటాయిస్తున్న ప్రధాని**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కి నిధులు కేటాయించడం అభినందనీయం**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

**మన దునియా,వరంగల్ జిల్లా: మార్చి 09**

వరంగల్ మునిసిపల్ కార్యాలయం వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ భారీగా నిధులు కేటాయిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. కేంద్ర పథకం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పథకానికి నిధుల సమీకరణ లో భాగంగా విదేశీ సహాయం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కలిసి కేంద్రం నిధుల్ని సమీకరించడం తో గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు సోమవారం గ్రేటర్ మున్సిపల్ కార్యాలయం వద్ద క్షీరాభిషేకం చేశారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ ఈ పథకం కింద 5257.20 కోట్లతో చేపట్టే పనులకు పాలనా పరమైన అనుమతి మంజూరు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు. కేంద్రం భారీగా నిధులు ఇస్తున్న ఖర్చు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారని పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గంట రవికుమార్ అన్నారు. ఇప్పటికే ఎయిర్పోర్టు మంజూరు చేసిన కేంద్రం.., తాజాగా అండర్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేసిందని.. ఇప్పటికే స్మార్ట్ సిటీ లో భాగంగా అనేక నిధులు ఇచ్చి నగరం రూపురేఖలు మార్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో హామీలు తప్ప అభివృద్ధి చేసింది లేదని విమర్శించారు. ఓట్ల కోసం ఇచ్చే హామీలు తప్ప ప్రజల బాగోగులు పట్టించుకున్న దాఖలు లేవని దుయ్యబట్టారు. కేంద్రం నిధులు ఇస్తున్న.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. బండ్ పనుల్లో ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రేటర్ వరంగల్ ఇప్పటివరకు అభివృద్ధి చెందిందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అని స్పష్టం చేశారు. వరంగల్లో బిజెపి ఎమ్మెల్యే కానీ ఎంపీ అభ్యర్థి లేకపోయినా కూడా కేంద్రం నిధులు ఇస్తుందని.. అదే అధికారంలో ఉంటే ఇంకేం నిధులు వస్తాయని గంట రవికుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, ప్రత్యేక వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, బిజెపి కార్పొరేటర్ గందె కల్పనా నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, బైరి నాగరాజు మరియు జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం నాన్యతగా ఉండాలంటే సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలి

**అల్పాహారం పది నెలల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి**

**మధ్యాహ్న భోజన పథకాన్ని హరేరామ హరేక్రిష్ణ ఫౌండేషన్ కు అప్పచెప్పాలనే విధానాన్నివిరమించుకోవాలి ఏఐటియుసి**

**ములుగు జిల్లా మర్చి 09 మన దునియా**



ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ఆధ్వర్యంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ధ ధర్నా నిర్వహించి గ్రీవెన్స్ లో వినతిపత్రం అందచేయడం జరిగినది ఈ కర్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ మధ్యహ్న భోజనాలను ప్రతీరోజు పరిశీలించాలని కలెక్టర్ల సధస్సులో సూచించిన ముఖ్యమంత్రి మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు కూడా పెంచితే భాగుండేది అన్నారు మార్కెట్ ధరలకు ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలు పొంతనే లేనందున నాన్యతతో ఎలా చేస్తారు అన్నారు మార్కెట్ లో గ్రుడ్డు ధర రూ,, 8/- లబిస్తుంటే ప్రభుత్వం మాత్రం రూ,, 6/- చెల్లిస్తుంది రెండు రూపాయల నష్టం తో వారానికి మూడు గ్రుడ్లు ఎలా వడ్డించాలో అధికారులే చెప్పాలని అన్నారు కనుక ప్రభుత్వం పూర్తిగా సరుకులు సప్లై చేయాలని ఎన్నికల హామీ అయిన రూ,, 10000/-ల వేతనాలు చెల్లించాలని అలాగే అకారణంగా కార్మికులను తొలగించ కుండా జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేసారు సమస్యలు పరిష్కారం కాని పక్షంలో అసెంబ్లీ సమావేశాల సంధర్బంగా చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ గున్నాల రాజకుమారి ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల గడ్డం భారతి కుడుముల సమ్మక్క మద్ధిబోయిన భారతి భాగ్య సామ సమ్మక్క రాధ మహేశ్వరీ సమ్మక్క కమల బుల్లి పుష్ప మణెమ్మ కవిత నాగరాణి అనసూర్య పెంటమ్మ సరోజన తదితరులు



# ప్రభుత్వ విద్యకు అండగా వంశీ రెడ్డి ఫౌండేషన్

**ఫౌండేషన్ ను అభినదించిన అదనపు కలెక్టర్ ఎన్ రవి..**

**మన దునియా,హనుమకొండ జిల్లా మడికొండ:మార్చి 09**



మడికొండ: ప్రభుత్వ విద్యకు అండగా ఉంటామని వంశీ రెడ్డి ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషంగా ఉందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి అన్నారు. మడికొండలోని తెలంగాణ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన టెన్త్ విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షల కోసం కావాల్సిన 50 వేల రూపాయల విలువగల పరీక్ష కిట్లను అలాగే బాలికల ఆశ్రమ పాఠశాల టెన్త్ విద్యార్థినిలకు మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో మెరిట్ సాధించిన విద్యార్థినుల కోసం టెన్త్ విద్యార్థులకు 30 వేలు, జూనియర్స్ కలశాల విద్యార్థినులకు 30 వేల రూపాయల నగదు ప్రోత్సాహాన్ని ఫౌండేషన్ డైరెక్టర్ కంచరకుంట్ల మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ రవి చేతుల మీదుగా విద్యాసంస్థ ఇంచార్జి ప్రిన్సిపాల్ జ్యోతి కి అందజేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అదనపు కలెక్టర్ ఎన్ రవి మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాను తలదన్నుతూ గురుకుల విద్యాలయాలు ఐఐటీ, ఎన్ఐటి, మెడిసిన్ లాంటి ఎన్నో పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ జాతీయ స్థాయిలో తెలంగాణ గురుకులాలను నిలపడం అభినందనీయం అన్నారు. క్యాడ్రెంట్ అనే ఐటీ కంపెనీని తన పుట్టిన గడ్డ కోసం స్థాపించిన సీఈఓ కంచరకుంట్ల వంశీ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. వారి బాల్యం నుంచి వారు ఎదిగిన తీరు అభినందనీయం అని అదనపు కలెక్టర్ అన్నారు.వంశీ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు సమాజం కోసం, ప్రభుత్వ విద్యా కోసం ముందుకు రావడం అభినందనీయం అన్నారు. రాబోయే రోజుల్లో వారు సమాజానికి ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. మురళీధర్ రెడ్డి లాంటి సామాజిక స్పృహ ఉన్న వ్యక్తులు సమాజంలో మంచి విషయమని అదనపు కలెక్టర్ కొనియాడారు.అనంతరం ఫౌండేషన్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. మా కాలంలో చదువుకోవడానికి ఎంతో కష్టపడ్డామని, ఇప్పుడు ప్రభుత్వం మీ కోసం సకల సౌకర్యాలు కల్పించి మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని, ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద తరగతి విద్యార్థులకు మేము సైతం అండగా ఉంటామని మా అబ్బాయి వంశీ రెడ్డి ఒక మంచి స్ఫూర్తితో స్థాపించిన వంశీ రెడ్డి ఫౌండేషన్ ను మీ వద్దకు చేర్చి మీ ఎదుగుదలకు దోహదం చేయాలనే దృఢ సంకల్పంతో వంశీ రెడ్డి ఫౌండేషన్ ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన మీరు రేపటి రోజున ఉన్నత స్థాయికి చేరితే అదే సంతృప్తి అన్నారు.మరొక విశిష్ట అతిథి జూనియర్ కళాశాల అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉన్నత కుటుంబాల నుండి చదివినది గొప్ప కాదు, పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవడం గొప్ప విషయం అన్నారు. వంశీ రెడ్డి ఫౌండేషన్ తప్పకుండా సమాజ ఉన్నతి దారులు వేస్తుందని అన్నారు..ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజిక్స్ అధ్యాపకులు మల్లారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మాలిక, ఫౌండేషన్ బాధ్యులు పిన్నింటి విజయ్ కుమార్, మధుకర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు..



# తిమ్మంపేటలో బండారి లక్ష్మీ ముదిరాజ్, బోళ్ల సమ్మక్క ముదిరాజ్ ల అకాల మరణం

- **బినివాళులు అర్పించిన మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ & కుల సభ్యులు.**

**మన దునియా వరంగల్ జిల్లా దుగ్గొండి,తిమ్మంపేట:మార్చి 09**



వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో బండారి లక్ష్మి, గొల్ల సమ్మక్క ముదిరరాజ్ లు అనారోగ్య రీత్యా అకాల మరణం చెందారు .విషయాన్ని మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) దుగ్గొండి మండల బాధ్యులు దండు అఖిల్, మేక నవీన్ మేక రాజ్ ల సమాచారం మేరకు మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ తో పాటు తిమ్మంపేట కుల పెద్దలు దండు రవి, దండు నర్సయ్య ముదిరాజ్ ,కుల సభ్యులు పాల్గొని మృతదేహాలపై పూలమాలలు వేసి జోహార్లు అంటూ నివాళులు అర్పించి,కుటుంబం సభ్యులను పరామర్శించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ బండారు లక్ష్మి కూలి పనులు చేసుకుంటూ, వడదెబ్బ ప్రభావం వలన గుండెపోటుతో మరణించడం బాధాకరమని,భర్త కొమురయ్య మంచితనాన్ని గుర్తు చేశారు. గతంలో లక్ష్మి కుమారుడు మరణించినప్పుడు మెపా చేసిన సేవలను గుర్తు చేశారు. అదే గ్రామానికి చెందిన బోళ్ల సమ్మక్క అనారోగ్యం రీత్యా మరణించడం బాధాకరమని,భర్త సాయిలు, కుమారుడు రాజేందర్ లు కుటుంబానికి చేసిన సేవలను గుర్తు చేశారు.మృతి చేసిన కుటుంబాలకు మెపా అండగా ఉంటుందని గతంలో చేసిన సేవలను గుర్తు చేసి, తిమ్మంపేట ముదిరాజ్ ల ఐక్యత పలు గ్రామాలకు ఆదర్శం అని వీరి సేవలు పలువురికి ఆదర్శం అని,నాయకత్వ లక్షణాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మంపేట గ్రామ కుల పెద్దమనిషి దండు రవి,వార్డు మెంబర్ మేక రాజు, దండు రాజు,భాష బోయిన రవి, మొద్దు వెంకటేశ్వర్లు, పొన్నం కుమ్మయ్య, దండు అఖిల్, దండు రాజేందర్, దండు నాగరాజు,దండు సుధాకర్, దండు రాజ్ కుమార్, దండు సదయ్య దండు రాజేందర్,దండు బాలయ్య,దండు రాములు,దండు అన్వర్, సునబోయిన రాజు, దండు రవి,మేక రాజయ్య,మేక రాజశేఖర్,మేక వినయ్, మేక రమేష్,మేక నవీన్, తెప్ప చిన్ని,తెప్ప శంకర్, జటబోయిన సుధాకర్, జటబోయిన జనయ్య, భూమ అజయ్,దండు రాజు, గంగరబోయిన నిరంజన్, బండారి పెద్ద మల్లయ్య, అలుమల్లు, పెద్ద కుమారస్వామి,చిన్న కుమారస్వామి,మల్లేష్, చేరాలు,ఐలయ్య, మల్లేశం,పవన్,శ్రీను, చిరబోయిన హరీష్, సురేష్, అన్నే బోయిన శ్రీను, అరుణ, వినోద లతో పాటు వివిధ గ్రామాల బంధువులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.



# విద్యార్థికి గుండు కొట్టించిన ఉపాధ్యాయుడు .. బ్లాక్ బోర్డ్ స్కూల్‌లో ఘటన

**మన దునియా,హాఫీజ్‌పేట్:మార్చి 09**




విద్యార్థికి గుండు కొట్టించిన ఉపాధ్యాయుడు .. బ్లాక్ బోర్డ్ స్కూల్‌లో ఘటనకొండాపూర్ : విద్యార్థికి బలవంతంగా గుండు గీయించిన సంఘటన హాఫీజ్‌పేట్ లోని బ్లాక్ బోర్డ్ స్కూల్ చోటుచేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బ్లాక్ బోర్డ్ ది స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఈశ్వర్‌కు లక్ష్మీ నరసింహ స్వామి మొక్కు ఉండటంతో జుట్టు పెంచుకున్నాడు.కాగా, జుట్టు విషయమై స్కూల్ ఉపాధ్యాయులు హెచ్చరించగా మొక్కు ఉన్నట్లు ఈశ్వర్ తెలిపాడు. హెచ్చరించిన అలానే జుట్టు ఉంచుకోవడంతో కోపోద్రిక్తుడైన ఉపాధ్యాయుడు శనివారం ఈశ్వర్ కు బలవంతంగా గుండు గీయించాడు.మొక్కు ఉన్న కూడా అలా ఎలా చేయిస్తారంటూ తల్లిదండ్రులు సదరు ఉపాధ్యాయుడిని నిలదీయగా తప్పయిందంటూ క్షమాపణలు చెప్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.స్కూల్ యాజమాన్యంపై ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అవ్వకుండా చూడాలంటూ కోరుతున్నారు. కాగా సంఘటనపై స్పందించిన మండల విద్యాధికారి వెంకటయ్య.. సంఘటనపై విచారం వ్యక్తం చేస్తూడ వెంటనే పాఠశాల యాజమాన్యానికి నోటీసులు జారీ చేయడంతో పాటు, డీఈఓ దృష్టికి తీసుకువెళ్తానన్నారు.

# గచ్చిబౌలిలో కల్తీ మాఫియా గుట్టురట్టు భారీగా వంట నూనె గోధుమ పిండి సీజ్....




**మన దునియా,గచ్చిబౌలి:మార్చి 09**

నిత్యావసర వస్తువుల ను కల్తీ చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు....గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో ఒక గోదాముపై దాడి చేసి, భారీ మొత్తంలో కల్తీ వంట నూనె, గోధుమ పిండిని స్వాధీనం చేసుకున్నారు....ఈ దాడుల్లో 5000 లీటర్ల కల్తీ వంట నూనె,5 టన్నుల కల్తీ గోధుమ పిండి స్వాధీనం చేసుకున్న పోలీసులు....ఈ అక్రమ వ్యవహారానికి ప్రధాన కారకులుగా భావిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు....గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు....

# బంగారి ప్రణయ్ - ఐశ్వర్య ముదిరాజ్ లను ఆశీర్వదించిన మెపా తెలంగాణ

**కుల సంప్రదాయాలను జనంలోకి తీసుకెళ్ళాలి.**

**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్**

**మన దునియా,వరంగల్ జిల్లా,నెక్కొండ:మార్చి 09**

వరంగల్ జిల్లా,నెక్కొండ మండలం, దీక్షకుంట గ్రామానికి చెందిన బంగారి యశోద యాదగిరి ముదిరాజ్ ల పెద్ద కుమారుడి వివాహం వరంగల్ పట్టణం శివనగర్ కు చెందిన సిరిపోతుల శీను వెంకటలక్ష్మిల కూతురు ఐశ్వర్యతో దీక్షకుంట గ్రామంలో వివాహం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ తో పాటు నెక్కొండ మండలం,దీక్షకుంట్ల గ్రామ మెపా బాధ్యులు, కుల బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. బంగారి ప్రణయ్ ముదిరాజ్ ఎందరో యువకులకు ఆదర్శమని,ఆయన రానున్న కాలంలో మెపా లో కీలక బాధ్యతలు తీసుకొని జాతికి సేవ చేయాలని, అలాగే కుల సాంప్రదాయాల జనంలోకి తీసుకెళ్లి సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించాలని కోరారు.కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, చిరబోయిన సాంబయ్య, పొన్నం మహేందర్,అల్లే కొమురయ్య,అన్నేబోయిన శ్రీను, పులి లావణ్య, బండారి సాంబయ్య, బండారి ప్రణయ్ ,పవన్, చిరబోయిన సురేష్, హరీష్, కుక్కల రామ చందర్,కుక్కల ఉదయ్ లతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది

- అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కవిత సహా 23 మందికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు ఇచ్చింది..!
- ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియ, కవితలతో సహా నిందితులందరికీ క్లీన్ చీట్ ఇచ్చిన రౌజ్ ఎవెన్యూ కోర్ట్..!
- ట్రయల్ కోర్ట్ ఇచ్చిన ఆర్డర్‌ను సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సీబీఐ..!
- కేసుకు సంబంధించిన తదుపరి విచారణను మార్చి 16కి వాయిదా..!
- అన్ని పక్షాలు తమ అభిప్రాయాలు, వాదనలు తదుపరి విచారణలో సమర్పించాలని సూచించిన కోర్టు..!

**మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 09**

అలాగే కేసు దర్యాప్తు చేసిన సిబిఐ అధికారిపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రౌజ్ ఎవెన్యూ కోర్టు న్యాయమూర్తి ఆదేశించినందున.. ఆ విషయంలో కూడా సీబీఐ తన పిటిషన్ లో హైకోర్టు ను అభ్యర్థించింది.. ఆ ఆదేశాలను కొట్టేయాలని సీబీఐ హై కోర్టు అభ్యర్థించినట్లు సమాచారం..!

## మహిళా సంఘాలు తయారు చేస్తున్న పిండి ఉత్పత్తులు పచ్చలను పరిశీలించిన డీపీఎం వకుల.


**మన దునియా,ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ:మార్చి 09**



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ని స్వయం సహాయక సంఘంలో ఉన్న మహిళలు తయారు చేస్తున్న పిండి వంటల గారెలు అరిసెలు గర్జలు కారంపూస బెల్లప్పలు మురుకులు ఊరగాయ ఉసిరికాయ ఎలిక్కాయ టమాటా మిర్చి తదితర ఆహార ఉత్పత్తులను తయారీని సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని స్వయం సహాయక సంఘంలో సభ్యురాలు ఇంటికెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఎం వకులా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఉత్పత్తి చేస్తున్న ప్రతి ఆహార ఉత్పత్తులకు జిల్లా కేంద్రంలో మంచి మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ప్రభుత్వం కూడా మహిళలకు అన్ని రంగాలలో ఆర్థికంగా సహాయ సహకారాలు అందించి స్వయం ఉపాధి కల్పించడానికి విశేషంగా కృషి చేస్తుందని. మహిళలు బ్యాంకు స్త్రీనిధి ఇతర మార్గాల ద్వారా పొందుతున్న రుణాలతో స్వయం ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపీఎం జగదీష్ సీసీలు వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంప్ డీల్ వ్యవహారంలో రూ.1లక్ష లంచం డిమాండ్ చేసి అడ్డంగా దొరికిపోయిన ఎస్సై


**మన దునియా,మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు:మార్చి 09**




మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలో ఇసుక ర్యాంప్ డీల్ వ్యవహారంలో తలదూర్చి రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసిన ఎస్సైదీనికి సంబంధించి రూ.20 వేలు ఫోన్ పే చేసి, రూ.80 వేలు మూడు రోజులో ఇస్తామన్న స్క్రీన్ షాట్లు వైరల్ ఈ విషయంపై కొన్ని విషయాలు తెలిపేందుకు మీడియా ముందుకు వెళ్లిన ఆంగోత్ బాలకృష్ణ దంపతులను అరెస్ట్ చేసిన పోలీసులు వాస్తవాలు చెప్పడం నేరమా? అంటూ బాలకృష్ణ దంపతులను వెంటనే విడుదల చేయాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?

కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.



# ఎంజీఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రారెడ్డి





**మన దునియా,వరంగల్:మార్చి 09**


వరంగల్:ఎంజీఎం హాస్పిటల్‌లో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. తేది 09.03.2026 న పబ్లిక్ హెల్త్ & మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎన్ టి యు సి) ఎమ్ జి ఎమ్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో,అధ్యక్షురాలు శాంతి కుమారి అధ్యక్షతన ఎంజీఎం అకాడమిక్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంజీఎం సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రా రెడ్డి హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా పీసీసీ జనరల్ సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంజీఎం,సి ఎస్ ఆర్ ఎమ్ ఓ లు డా.అశ్విని కుమార్, డా.మమత,డా.రాంబాబు, డా.శ్రీనివాస్,నర్సింగ్ సూపరింటెండెంట్ కడారి దయశీల మరియు ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్, తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు,ఫార్మసీ కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షులు ఉప్పు భాస్కర్ రావు,ఎన్ టి యు సి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎ. సరళా రాణి, జనరల్ సెక్రటరీ ఎం. ప్రీతి సజిని,కోశాధికారి ఎం డి. సల్మా,వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిపాక కార్తీక్,ఉపాధ్యక్షురాలు ఎస్.రాజ్యలక్ష్మి,ముఖ్య సలహాదారు జి. ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. హరీష్ చంద్రారెడ్డి మాట్లాడుతూ,మహిళలు అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారని, మహిళల సాధికారతకు సమాజం మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎంజీఎం హాస్పిటల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు.పీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మహిళల సాధికారత దేశ ప్రగతికి పునాది అని అన్నారు.ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐ ఎన్ టి యు సి ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన పిఆర్సి,పెండింగ్ డిఎలు, పెండింగ్ బిల్లులు తదితర సమస్యలను ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా 350 మంది మహిళా ఉద్యోగినులకు స్వీట్స్ పంచి,కేక్ కట్ చేసి సంబురాలు చేసుకోవడం జరిగింది.అలాగే మహిళా ఉద్యోగినులందరినీ శాలువాలు, పూల బొకేలు మరియు మెమెంటోలతో ఘనంగా సన్మానించడం కార్యక్రమంలో ఎంజీఎం ఉద్యోగులు, వరంగల్‌హనుమకొండ జిల్లాల ఫార్మసీ ఆఫీసర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నీరు అమృతంతో సమానం!

ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంతో వయసుతో సంబంధం లేకుండా వచ్చే స్థూలకాయం ఒకటి.ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి మంచి ఆహారం, వ్యాయామమే మార్గం. అంతేకాకుండా కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల బరువు తగ్గొచ్చని మన పెద్దలు చెబుతున్నారు. బరువు తగ్గడానికి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే.. నిమ్మ, తేనె: ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయ, ఒక చెంచా తేనె, చిటికెడు ఎండుమిర్చి వేసి తినాలి. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే మూలకం ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కొవ్వు కణాలు పేరుకుపోవడానికి అనుమతించదు. నిమ్మకాయలో ఉండే ఆస్కార్బిక్ యాసిడ్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరం నుండి విషపూరిత మూలకాలను తొలగించడంలో సహాయపడుతుంది. సోంపు నీరు: 6-8 సోంపు గింజలను ఒక కప్పు నీటిలో ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని వడపోసి ఉదయం ఖాళీ కడుపుతో వేడి వేడిగా తాగాలి. ఇది అధిక ఆకలి సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఇది శరీరంలోని మురికిని శుభ్రపరుస్తుంది. మూత్రవిసర్జన, చెమట అధికంగా వచ్చేలా ప్రేరేపిస్తుంది. జీలకర్ర నీరు: జీలకర్ర నీటిని తాగడం వల్ల స్థూలకాయం త్వరగా తగ్గుతుంది. ఇందులో క్యూమినాల్డిహైడ్, థైమోక్వినోన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్ , కీళ్ల నొప్పులు వంటి పరిస్థితులు ఉంటే, చికాకు, వాపును తగ్గించడంలో జీలకర్ర నీరు ప్రభావవంతంగా ఉంటుంది. మెంతి గింజల నీరు: మెంతి నీరు తాగడం వల్ల స్థూలకాయం తగ్గడమే కాకుండా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో మెంతులు సహకరిస్తాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ముందుగా 1 టీస్పూన్ మెంతి గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. దీని తరువాత, ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ నీటిని వడపోసి ఖాళీ కడుపుతో తాగాలి.



## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# గంభీర్, బుమ్రాపై ప్రత్యేక ప్రశంసలు కురిపించిన ధోనీ



ముంబై: 2026 టీ20 వరల్డ్‌కప్‌ను ఇండియా కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో సూర్యకుమార్ సేన 96 రన్స్ తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది. టీ20 వరల్డ్‌కప్ టైటిల్‌ను మూడోసారి చేజిక్కించుకున్న టీమిండియా చరిత్రసృష్టించింది. అయితే 2007లో ఇండియాకు టీ20 వరల్డ్‌కప్ అందించిన మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ(మీా ఱఇఫ్రశీఅఱ).. ఇవాళ తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించారు. ప్రధాన కోచ్ గంభీర్‌తో పాటు బౌలర్ బుమ్రాపై ధోనీ తన మెసేజ్‌లో ప్రశంసలు కురిపించాడు. గంభీర్ తన కోచింగ్ నైపుణ్యంతో జట్టును విజయతీరాలకు తీసుకెళ్లినట్లు ధోనీ తన సందేశంలో పేర్కొన్నాడు. గంభీర్ తన బృందంతో అసాధారణ ప్రతిభను కనబరిచినట్లు తెలిపాడు. ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్న జస్‌ప్రీత్ బుమ్రాను కూడా ధోనీ మెచ్చుకున్నాడు. బుమ్రా ఓ చాంపియన్ బౌలర్ అని తన మెసేజ్‌లో పేర్కొన్నాడు. బుమ్రా గురించి ఏమీ చెప్పకపోవడమే గొప్ప విషయమన్నాడు. భారత జట్టు అత్యద్భుతంగా రాణించిందని, అహ్మదాబాద్‌లో చరిత్ర సృష్టించారని, భారత బృందానికి, సపోర్ట్ స్టాఫ్‌కు తన మెసేజ్‌లో ధోనీ కంగ్రాట్స్ తెలిపాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం రాత్రి న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ పోరులో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో మట్టికరిపించి ట్రోఫీని నిలబెట్టుకుంది టీమిండిచా. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్‌కు ఇది వరుసగా రెండో వరల్డ్ కప్ (2024 తర్వాత) కాగా స్వదేశంలో ఈ ట్రోఫీ గెలిచిన మొదటి జట్టుగా రికార్డు సాధించింది. ఫైనల్‌లో సంజూ శాంసన్ (46 బంతుల్లో 89, 5 ఫోర్లు, 8 సిక్సులు), ఇషాన్ కిషన్ (25 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులు), అభిషేక్ శర్మ (21 బంతుల్లో 52, 6 ఫోర్లు, 3 సిక్సులు) విధ్వంసకర మెరుపులతో భారత్.. 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల రికార్డు స్కోరు చేసింది. ఛేదనలో బుమ్రా (4/15) పేస్ పదునుకు తోడు అక్షర్ పటేల్ (3/27) స్పిన్ మాయతో కివీస్ 19 ఓవర్లలో 159కే కుప్పకూలింది. టిమ్ సీఫర్ట్ (26 బంతుల్లో 52, 2 ఫోర్లు, 5 సిక్సులు) టాప్ స్కోరర్ కాగా కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (35 బంతుల్లో 43, 3 ఫోర్లు, 2 సిక్సులు) మినహా మిగిలినవారంతా నిరాశపరిచారు. బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', శాంసన్‌కు(321 పరుగులు) 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డులు దక్కాయి.

# స్విస్ ఓపెన్ నుంచి సింధు ఔట్.. లక్ష్య సేన్ డౌటే..!



ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో ఆడలేకపోయిన భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు (ఫ్రూ ూఱఅఅస్త్రబ) కీలక నిర్ణయం తీసుకుంది. తీవ్ర భయాందోళన మధ్య దుబాయ్ నుంచి స్వదేశం వచ్చిన సింధు.. స్విస్ ఓపెన్‌లోనూ ఆడకూడదని తీర్మానించుకుంది. మూడు రోజుల దుబాయ్‌లో బిక్కుబిక్కుమంటూ గడిపిన తను.. మానసికంగా, శారీరకంగా సన్నద్ధంగా లేనందునే స్విస్ ఓపెన్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు పేర్కొంది.పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా దుబాయ్‌లో చిక్కుకున్న పీవీ సింధు ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు దూరమైంది. మూడు రోజుల తర్వాత స్వదేశం చేరుకున్న తెలుగు తేజం ఇంకా కుదురుకోలేదు. దాంతో.. వెంటనే కోర్టులోకి దిగేందుకు ఆమె సిద్ధంగా లేదు. సో.. స్విట్జర్‌లాండ్ ఓపెన్ టోర్నమెంట్ నుంచి వైదొలగాలని సింధు నిర్ణయించుకుంది.రెండోసారి కూడా ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో కంగుతిన్న లక్ష్య సేన్(ఝఒఎంష్త్రఝ ూవఅ) సైతం ఈ పోటీల్లో ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. మార్చి 10 నుంచి మొదలయ్యే ఈ ఈవెంట్‌కు తాను అందుబాటులో ఉండదని ఆమె తెలిపింది. స్విట్జర్‌లాండ్‌లోని సెయింట్ జకొబ్‌షల్లేలో మార్చి 10వ తేదీ నుంచి మార్చి 15 వరకూ స్విస్ ఓపెన్ జరుగనుంది.

# ట్రెండింగ్‌లో భారత కెప్టెన్ పాత ఫొటోలు.. సూర్య రియాక్షన్ ఇదే..!

: భారత్‌ను విశ్వవిజేతగా నిలిసిన సూర్యకుమార్ యాదఎ నెట్టింట ట్రెండింగ్‌లో ఉన్నాడు. టీమిండియాకు మూడో టీ20 ప్రపంచకప్ కట్టబెట్టి.. ఎంఎస్ ధోనీ రోహిత్ శర్మ వంటి దిగ్గజ సారథుల సరసన నిలిచిన సూర్యను మాజీలు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ఈ సందర్భంగా భారత కెప్టెన్ పాత ఫొటోలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. దాదాపు పదమూడేళ్ల కిందటి తన ఫొటోలు నెట్టింట హల్‌చల్ చేస్తుండడంపై సూర్యకుమార్ స్పదించాడు.టీ20 సంచనలంగా భారత జట్టులోకి దూసుకొచ్చిన సూర్యకుమార్ యాదవ్ తన కలను సాకారం చేసుకున్నాడు. రెండేళ్ల క్రితం రోహిత్ శర్మ వారసుడిగా పగ్గాలు చేపట్టిన సూర్య.. టీమిండియాను తిరుగులేని శక్తిగా నిలిపాడు. వరుసగా ద్వైపాక్షిక సిరీస్‌లు గెలుపొందిన భారత జట్టుకు పొట్టి ప్రపంచకప్ ట్రోఫీని అందించాడీ మిస్టర్ 360. మూడో టీ20 కప్‌తో యావత్ భారతావనిని సంబురాల్లో మునిగితేలుతున్న వేళ.. సూర్య భాయ్ పాత ఫొటోలు ఆన్‌లైన్‌లో వైరలవుతున్నాయి.వాటిలో ఒకటి పెట్రోల్ పంపు ప్రారంభోత్సవం సందర్భంగా తీసిన ఫొటోకాగా.. రెండోది అహ్మదాబాద్ పిలుస్తోంది అనే ట్యాగ్‌తో ఉన్న ఫొటో. ఈ రెండు ఫొటోలపై సూర్య స్పందిస్తూ.. 'కొందరు నా పాత ఫొటోలు రెండు ట్రెండ్ అవుతున్నాయని చెప్పారు. నా సోషల్ మీడియా బృందం సైతం ఈ ఫొటోలను చూసి.. నాకు వాట్సాప్ చేసింది. పెట్రోల్ పంపు దగ్గరి ఫొటో చూడగానే 2010 రోజులు గుర్తుకొచ్చాయి.నా స్నేహితుడి పెట్రోల్ పంపు ప్రారంభోత్సవానికి వెళ్లాను. అప్పుడు దిగిన ఫొటోనే అది. ఇక రెండో ఫొటో విషయానికొస్తే.. అహ్మదాబాద్ పిలుస్తోంది అనే క్యాప్షన్‌తో పెట్టాను. ఆ ఫొటోలో చెప్పినట్టుగా ఇంత దూరం రావడానికి 15 ఏళ్లు పట్టింది. ఇన్నేళ్ల ప్రయానం నిజంగా అద్భుతం' అని సూర్యకుమార్ యాదవ్ పేర్కొన్నాడు.





# భారత వరల్డ్‌కప్ కోచ్‌ను పట్టేసిన శ్రీలంక.. గెలుపు బాట తొక్కిస్తాడా..!

పొట్టి ప్రపంచకప్‌లో సూపర్ 8 దశలోనే నిష్క్రమించిన శ్రీలంక వన్డే ప్రపంచకప్‌పై గురి పెట్టింది. స్వదేశంలో చెత్త ఆటతో నిరాశపరిచిన లంకను గాడీలో పెట్టేందుకు గ్యారీ కిరెస్టెనను ఆశ్రయించింది ఆ దేశ బోర్డు. అనుభవజ్ఞుడైన ఈ దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడిని రెండేళ్ల కాలానికి ప్రధాన కోచ్‌గా నియమించింది శ్రీలంక క్రికెట్. సనత్ జయసూర్య స్థానాన్ని కిర్‌స్టెన్ భర్తీ చేయనున్నాడు. సుదీర్ఘ అనుభవమున్న గ్యారీ ఏప్రిల్ నుంచి లంక కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు.రెండేళ్ల కిత్రం టీ20 ప్రపంచకప్ వైఫల్యాన్ని సొంతగడ్డపై కొనసాగించిన శ్రీలంక సూపర్ 8లోనే ఇంటిదారి పట్టింది. వరల్డ్‌కప్ హీరో, మాజీ ఆటగాడు సనత్ జయసూర్య కోచింగ్‌లో ఏడాది కాలంగా గొప్పగా ఆడిన లంక.. వరల్డ్‌కప్‌లో మాత్రం తేలిపోయింది. స్వదేశంలోనూ చతికిలపడిన లంకకు కోచ్‌గా ఉండలేనని జయసూర్య వైదిలిగాడు. అతడి రాజీనామాతో కొత్త కోచ్ వేటను మొదలెట్టిన శ్రీలంక క్రికెట్ అనుభవజ్ఞుడైన గ్యారీ కిర్‌స్టెన్‌ను తదుపరి కోచ్‌గా నియమించింది. రెండేళ్ల కాంట్రాక్ట్‌లో భాగంగా ఏప్రిల్ 15వ తేదీ నుంచి అతడు కోచ్‌గా సేవలందించనున్నాడు.

కోచ్‌గా ఘనతలు..

ఆటగాడిగా విజయవంతమైన కిర్‌స్టెన్ కోచ్‌గానూ గొప్పగా రాణించాడు. 2011లో భారత జట్టు వన్డే వరల్డ్‌కప్ విజయంతో కీలకమైన గ్యారీ.. ఆపై ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ (+బయిఖతీఫ్ ంఖుఅం) జట్టును అరంగేట్రంలోనే ఛాంపియన్‌గా నిలిపాడు. అనంతరం పాకిస్థాన్ జట్టుకు కొన్నిరోజులు కోచ్‌గా సేవలందించిన అతడు.. పొట్టి వరల్డ్‌కప్‌లో నమీబియా జట్టుకు కన్సల్టెంట్‌గా పని చేశాడు. వచ్చే ఏడాది వరల్డ్‌కప్ పోటీలకు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయంగా101 టెస్టులు, 185 వన్డేల్లో దక్షిణాఫ్రికాకు కిర్‌స్టెన్ ప్రాతినిధ్యం వహించాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం




## విజయ్‌ను రష్మిక పూర్తిగా మార్చేసింది: విజయ్ దేవరకొండ మేనమామ

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల వివాహ బంధంపై వస్తున్న వార్తలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. వీరిద్దరూ పెళ్లి పీటలు ఎక్కిన శుభ సందర్భంలో, విజయ్ దేవరకొండ మేనమామ, ప్రముఖ నిర్మాత యష్ రంగినేని ఒక ఇంటర్వ్యూలో పంచుకున్న విషయాలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. విజయ్ వ్యక్తిత్వంలో వచ్చిన మార్పుల వెనుక రష్మిక ప్రభావం ఎంత ఉందో ఆయన వివరించారు. ఇంటర్వ్యూలో యష్ రంగినేని మాట్లాడుతూ... గతంలో విజయ్‌కు పెళ్లి పట్ల అంతగా ఆసక్తి ఉండేది కాదని, కెరీర్‌పైనే పూర్తి దృష్టి పెట్టాలని భావించేవాడని గుర్తు చేసుకున్నారు. అయితే రష్మిక పరిచయం తర్వాత విజయ్ ఆలోచనా విధానంలో చాలా మార్పులు వచ్చాయని, ఆమె అతడిని ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా మార్చిందని ప్రశంసించారు. ‘విరోష్‘ జంట పట్ల తమ కుటుంబమంతా ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అయితే, సెలబ్రిటీల మధ్య తరచూ విడాకులు, విభేదాలు వస్తున్న తరుణంలో వీరిద్దరి విషయంలో కూడా మొదట్లో కుటుంబ సభ్యులు కొంత ఆందోళన చెందారని ఆయన నిజాయతీగా అంగీకరించారు. కానీ ఒకరిపై ఒకరికి ఉన్న అపారమైన గౌరవం, అవగాహన చూశాక ఆ భయాలన్నీ తొలగిపోయాయని రంగినేని వివరించారు. భవిష్యత్తు గురించి ఎవరూ కచ్చితంగా చెప్పలేమని, కానీ ఆ దేవుడి దయతో వీరిద్దరూ జీవితాంతం ఇలాగే అన్యోన్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## ఆ నిర్మాత వల్ల నెల రోజులు ఖాళీగా ఉన్నా... నా మేనేజర్‌ను బూతులు తిట్టారు: ఆదాశర్మ

బాలీవుడ్ నటి ఆదా శర్మ సినీ ఇండస్ట్రీలో తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని అభిమానులతో పంచుకున్నారు. డేట్స్ సర్దుబాటు చేసే క్రమంలో ఓ నిర్మాత తన మేనేజర్‌ను బూతులు తిట్టారని, ఆ నిర్మాత తీరు వల్ల తాను నెల రోజుల పాటు ఎలాంటి పని లేకుండా ఇంటికే పరిమితమవ్వాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోను పోస్ట్ చేశారు. తాను ఒకే సమయంలో మూడు సినిమాలకు అంగీకరించానని, అయితే మొదటి సినిమా డేట్స్ పదే పదే మారడంతో మిగతా రెండు ప్రాజెక్టుల షెడ్యూల్స్‌కు ఇబ్బంది వచ్చిందని ఆదా తెలిపారు. అయినా సరే మొదటి సినిమా నిర్మాత తనకు ఆ పలానా తేదీలే కావాలని పట్టుబట్టారని, ఈ క్రమంలో తన మేనేజర్‌ను అసభ్య పదజాలంతో దూషించారని ఆమె వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న మిగతా ఇద్దరు దర్శకులు చాలా హుందాగా వ్యవహరించి తమ షూటింగ్ తేదీలను మార్చుకున్నారని ఆదా వివరించారు. మూడో సినిమా నిర్మాత అయితే తనకోసం ఏకంగా ఇతర నటీనటుల డేట్స్ కూడా అడ్జస్ట్ చేశారన్నారు. “ఇండస్ట్రీలో చెడ్డవాళ్లే కాదు, మంచివాళ్లు కూడా ఉన్నారని చెప్పడానికే ఈ విషయం చెబుతున్నా“ అని ఆమె అన్నారు. అయితే, అందరూ సర్దుబాటు చేసుకున్నాక, మొదటి సినిమా నిర్మాత మాత్రం తనకు ఇప్పుడు ఆ డేట్స్ వద్దని చెప్పడంతో తాను మానసికంగా, ఆర్థికంగా దెబ్బతిన్నానని ఆదా వాపోయారు. ఇదే సమయంలో ‘ది కేరళ స్టోరీ‘ సీక్వెల్‌లో తాను ఎందుకు నటించడం లేదన్న దానిపై కూడా ఆదా శర్మ స్పందించారు. తాను భాగం కాని సినిమా గురించి వార్తల్లో నిలవడం కోసం మాట్లాడటం సరికాదన్నారు. తనకు సీక్వెల్‌లో అవకాశం వచ్చిందా లేదా అనేది మేకర్స్, తన మధ్య ఉండాల్సిన విషయమని స్పష్టం చేశారు. మొదటి భాగం ఆఫ్ఘనిస్తాన్‌లోని ఐసిస్ క్యాంపుల నేపథ్యంలో సాగితే, రెండో భాగం పూర్తిగా భిన్నమైన కథ అని ఆమె తెలిపారు.





# మైక్ దొరికితే తెలివి పెరగదు.. పార్థిబన్‌కు త్రిష స్ట్రాంగ్ కౌంటర్!

ప్రముఖ నటుడు ఆర్. పార్థిబన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ ఘాటుగా స్పందించారు. మైక్రోఫోన్ చేతికి దొరికినంత మాత్రాన మాట్లాడే మాటల్లో తెలివి ఉండదని, అది మూర్ఖత్వాన్ని మరింత గట్టిగా వినిపిస్తుందని ఆమె చురకలంటించారు. ఇటీవల ఒక అవార్డుల కార్యక్రమంలో త్రిషను ఉద్దేశించి పార్థిబన్ చేసిన వ్యాఖ్యలు కోలీవుడ్‌లో దుమారం రేపాయి. అసలేం జరిగింది? ఇటీవల జరిగిన గలాటా అవార్డ్స్ కార్యక్రమంలో గతంలో తను కలిసి పనిచేసిన నటీనటులపై అభిప్రాయం చెప్పాలని పార్థిబన్‌ను కోరారు. ఈ క్రమంలో తెరపై త్రిష ఫొటో కనిపించగానే, ఆయన ఆమె పేరును నేరుగా ప్రస్తావించకుండా పరోక్ష వ్యాఖ్యలు చేశారు. “ఈ కుందవైని కొన్ని రోజులు ఇంట్లోనే ఉంచాలి. బయటకు రాకుండా చూసుకోవాలి. అదే మంచిది“ అని అన్నారు. ఇటీవల నటుడు, రాజకీయ నాయకుడు విజయ్‌తో కలిసి త్రిష ఒక వివాహ వేడుకలో కనిపించిన నేపథ్యంలో పార్థిబన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. “ఇటీవల జరిగిన ఒక ఈవెంట్‌లో ఒక వ్యక్తి తన అసిస్టెంట్ ద్వారా చెప్పించి చివరి నిమిషంలో నా పేరు, ఫొటో చేర్చారని ఆర్గనైజర్లు నాకు తెలిపారు“ అని ఆమె వెల్లడించారు. “చేతిలో మైక్ ఉన్నంత మాత్రాన మాట్లాడే మాటలు తెలివైనవిగా లేదా హాస్యంగా ఉండవు. అది మూర్ఖత్వాన్ని మరింత గట్టిగా వినిపిస్తుంది. అవగాహన లేకుండా మాట్లాడే అసభ్యకరమైన మాటలు ఎవరిని ఉద్దేశించి అన్నారో వారి కంటే, మాట్లాడిన వ్యక్తి గురించే ఎక్కువ చెబుతాయి“ అని ఆమె పోస్ట్ చేశారు. త్రిష స్పందనకు నెటిజన్ల నుంచి మద్దతు లభించింది. క్షమాపణ చెప్పిన పార్థిబన్ తన వ్యాఖ్యలపై వివాదం ముదరడంతో నటుడు పార్థిబన్ దిగివచ్చారు. ఈ నెల 8న తన ఎక్స్ ఖాతా ద్వారా క్షమాపణలు తెలిపారు. త్రిషను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నానని పేర్కొన్నారు. దీంతో ఈ వివాదం ప్రస్తుతానికి సద్దుమణిగింది. అయితే, సహనటిపై సీనియర్ నటుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com